శ్రీరస్తు

# నృసింహశతకము

ఇది

మంగు వెంకట రంగనాథరావు గారిచేత

ముద్రించి ప్రకటింపఁబడియె

మొదటికూర్పు 1000 ప్రతులు

కాకినాడ

శ్రీవేంకటేశ్వర విద్యాసాగర ముద్రాక్షరశాల

1913

వెల 0—2—0

85/1913
S1 No. 4113
Acc No 9131
76

శ్రీరస్తు.

85/1913

# నృసింహశతకము.

సీ. శ్రీమనోహర సురార్చిత సింధుగంభీర । భక్తవ
త్సలకోటి భానుతేజ । కంజనేత్ర హిరణ్యకశ్యపాం
తకశూర । సాధురక్షణశంఖచక్రహస్త । ప్రహ్లాదవ
రద పాపధ్వంస సర్వేశ । క్షీరసాగరశయన కృష్ణ
వర్ణ । పక్షివాహన నీలభ్రమరకుంతలజాల । పల్లవా
రుణపాదపద్మయుగళ - తే. చారు శ్రీచందనాగరు
చర్చితాంగ । కుందకుట్మలదంత వైకుంఠధామ । భూ
షణవికాస శ్రీధర్మపురనివాస । దుష్టసంహార నరసిం
హ దురితదూర. సీ. పద్మలోచన సీసపద్యముల్ నీ
మీద । జెప్పబూనితినయ్య చిత్తగింపు । గణయతిప్రా
సలక్షణముజూడగలేదు । పంచకావ్యశ్లోక పఠనలే
దు । అమరకాండత్రయంబరసిజూడగలేదు । శాస్త్రీ
యగ్రంథముల్ చదువలేదు । నీకటాక్షంబున నేర
చించితిగాని । ప్రజ్ఞనాయదిగాదు ప్రస్తుతింప - తే.
దప్పుబడ నేమి సద్భక్తి తక్కువౌనె । చెఱకునకువం

కగానేమి చెడునెతీపు॥ భూ॥ సీ. నరసింహ నీదివ్య నామమంత్రము చేత। దురితజాలము లన్ని దోలవచ్చు। నరసింహ నీదివ్యనామమంత్రము చేత। బలువైరరోగముల్ బాపవచ్చు। నరసింహ నీదివ్యనామమంత్రము చేత। రిపుసంఘముల సంహారింపవచ్చు। నరసింహనీదివ్యనామమంత్రము చేత। దండహస్తునిబంట్ల దఱుమవచ్చు - తే. భళిర నేనీమహామంత్ర బలము చేత। దివ్య వైకుంఠపదవి సాధింపవచ్చు॥ భూ॥ సీ. ఆదినారాయణాయనుచు నాలుకతోడ। బలుక నేర్చినవారిపాదములకు। సాష్టాంగ ముగనమస్కార మర్పణ జేసి। ప్రస్తుతించెద నయ్య బహువిధముల ధరణిలో నరులెంత దండివారైనను నిన్ను గాననివారి నెన్నెరింప। నేము శ్రేష్ఠులమంచు నిక్కుచుండెడివారి। చెంత జేరగబోను శేషశయన॥ పరమసాత్వికులైననీభక్తవరుల। దాసులకు దాసుడను జుమ్మి ధాత్రిలోన ॥భూ॥ సీ. ఐశ్వర్యములకు నిన్న నుసరింపగలేదు। ద్రవ్యమిమ్మని వెంట దగులలేదు॥ కనకమిమ్మనిచాల గష్టపెట్టుటలేదు। పల్లకిమ్మనినోట బలుకలేదు। సొమ్ములిమ్మని నిన్ను నమ్మి

కొల్వగ లేదు । భూములిమ్మని వేరు పొగడ లేదు । బల
ములిమ్మని నిన్ను బతిమాలగా లేదు । పసులనిమ్మని ప
ట్టుపట్ట లేదు ॥ నేను గోరినదొక్కటే నీలవర్ణ । చ
య్యనను మోక్ష మిచ్చిన జాలు నాకు ॥ భూ ॥ సీ.
మందుడ నని నన్ను నింద జేసిన నేమి । నాదీనతను
జూచి నవ్వ నేమి । దూరభావము లేక తూలనాడిన
నేమి । ప్రీతి సేయక వంక బెట్ట నేమి । కక్కసంబు
లు వల్కి వెక్కిరించిన నేమి । తీవ్రకోపము చేత ది
ట్టనేమి । యెచ్చుమాటల చేత నెమ్మెలాడిన నేమి ।
చేరి చాపట గేలి చేయ నేమి ॥ కల్పవృక్షము వలె
నీవు గల్గ నింక ప్రజలలక్ష్యంబు నాకేల పద్మనాభ ॥ భూ ॥
సీ. చిత్తశుద్ధిగ నీకు సేవ జేసెదగాని । పుడమిలో జను
ల మెప్పులకు గాదు । జన్మపావనతకై స్మరణ జేసెదగా
ని । సరివారిలో బ్రతిష్ఠలకు గాదు । ముక్తి కోసరము నే
మ్రొక్కి వేడెదగాని । దండిభాగ్యము నిమిత్తంబు
గాదు । నిన్ను బొగడను విద్య నేర్చితినే కాని । కుక్షి
నిండెడి కూటికొఱకు గాదు ॥ పారమార్థికమునకు
నే బాటుపడితి । గీర్తికి నపేక్ష పడ లేదు కృష్ణవర్ణ ॥
భూ ॥ సీ. శ్రవణరంధ్రముల నీ సత్కథల్ పొగడం

గ। శేషమానందంబు లేనివాడు। పుణ్యవంతులు
నిన్ను బూజసేయగ జూచి। భావమందుత్సాహ ప
డనివాడు। భక్తవర్యులు నీప్రభావముల్ పొగడంగ।
దత్పరత్వములేక తలఁగువాడు। తనచిత్తమందు నీ
ధ్యాన మెన్నఁడులేక। కాలమంతయు వృథా గడ
పువాడు॥ వసుధలో నెల్ల వ్యర్థుఁడు వాఁడెయగు
ను। మఱియు జెడుగాక యెప్పుడు మమతనొంది॥
భూ॥ సీ. గౌతమీస్నానాన కడతేరుదామంటె।
మొసలి చన్నీళ్ళలో మునుగలేను। తీర్థయాత్ర
లచే గృతార్థుఁడౌదామంటె। బడలి నేమంబులే న
డపలేను। దానధర్మముల సద్గతిని జెందుదమంటె।
ఘనముగా నావద్ద ధనములేదు। తప మాచరించి
సార్థకము నొందుదమంటె।నిమిష మైన నుమన
ను నిలుపలేను। కష్టముల కోర్వ నాచేతగాదు ని
న్ను।స్మరణజేసెద నాయథాశక్తికొలఁది॥ భూ॥ సీ.
అర్థివాండ్రకు నీక హానిజేయుటకంటె। దెంపు
తో వననాభి దినుట మేలు। ఆడుబిడ్డలసొమ్ము లప
హరించుటకంటె బండగట్టుక నూత బడుట మేలు।
పసులకా తలఁబట్టిపల్లె హూణులకంటె బడబాగ్ని కీలల

బడుటమేలు । బ్రతుకజాలక వొంగపనులు సేయు-
టకంటె గొంగుతో ముష్టెత్తుకొనుటమేలు ॥ జలజ-
దళనేత్రనీభక్తజనులతోడి । జగడమాడెడుపనికం
టె జావుమేలు ॥ భూ॥

సీ. గార్ధభంబున కేల కస్తూరితిలకంబు మర్కటంబు
న కేల మలయజంబు । శార్దూలమున కేల శర్క-
రాపూపంబు । సూకరంబున కేల చూతఫలము ।
మార్జాలమున కేల మల్లెపువ్వులబంతి । గుడ్లగూబల
కేల కుండలములు । మహిషంబునకును నిర్మలవస్త్ర
మదియేల । బకసంతతికి నేల పంజరంబు ॥ ద్రోహ
చింతన జేసెడి దుర్జనులకు । మధురమైనట్టి నీనా
మమంత్రమేల ॥ భూ ॥ సీ. పసరంబు పంజైన బసు
లకాపరితప్పు । ప్రజలు దుర్జనులైన ప్రభునితప్పు ।
భార్య గయ్యాళైన ప్రాణనాథునితప్పు । తనయు
డు దుష్టయిన తండ్రితప్పు । సైన్యంబు చెదరిన సై
న్యనాథునితప్పు । కూతురు చెడుగైన మాతతప్పు ।
అశ్వంబుచెడుగైననారోహకునితప్పు । దంతిదుష్ట
యిన మావంతతప్పు ॥ ఇట్టితప్పు లెరుంగక యిచ్చ
వచ్చి । నటుల మెలగుదు రిప్పుడీయవనిజనులు ॥ భూ॥

సీ. కోతికిజలతారు కుళ్ళాయి యేటికి । విరిజాజిపూ
దండ విధవకేల । ముక్కిడితొత్తుకు ముత్తెంపుసత్తేల ।
సద్దమేమిటికిజాత్యంధునకును మాచకమ్మకు నేలవరా
క్తికహారముల్ క్రూరచిత్తునికి సద్గోష్ఠులేల । ఎను
బోతును నేల బింకంపు నిష్ఠలు । నాతి యేటికి దు
ష్టవర్తనునకు । మాటనిలకడ సుంకరి మోటు కేల ।
చెవిటివానికి సత్కథాశ్రవణమేల ॥ భూ ॥ సీ. మా
న్యంబులీయ సమర్థుఁడొకఁడు లేడు । మాన్యముల్
చెఱుప సమర్థులంత । యెండిన యూళ్ళగోడెఱి
గింప డెవ్వఁడు బండిన యూళ్ళకు బ్రభువులంత యితఁడు
పేదయటంచు నెఱిగింప డెవ్వఁడు । కలవారిసిరు లెన్న
గలరు చాల । వనయాలి చేష్టల తప్పెన్న డెవ్వఁడు ।
బఱకాంత ఱంకెన్న బెద్దలంత ॥ యిట్టిదోషుల కధి
కారమిచ్చినట్టి । ప్రభులతప్పులటంచును బలుకవలె
ను ॥ భూ ॥ సీ. తల్లిగర్భమునుండి ధనము తే డెవ్వఁడు
వెళ్ళిపొయ్యెడినాఁడు వెంటరాదు । లక్షాధికారైన
లవణ మన్న మెకాని । మెఱుగుబంగారంబు మ్రింగ
బోఁడు । విత్తమార్జన జేసివిఱ్ఱవీగుటె కాని । కూడబెట్టి
నసొమ్ము తోఁడరాదు । పొందుగా మఱుగైన భూమి

లోపలబెట్టి। దానధర్మములేక దాచిదాచి॥ తుద
ను దొంగల కిత్తురో దొరలకప్పనో। తేనె జుంటీగలి
య్యవా తెరువరులకు॥ భూ॥ సీ. లోకమందెవడైన
లోభిమానవుడున్న। భిక్షమర్థికి జేత బెట్టలేడు।
తానుబెట్టక యున్న దగవుపుట్టదుగాని। యొరులు
పెట్టగజూచి యోర్వలేడు। దాతదగ్గఱ జేరి తనము
ల్లె చెడినట్లు। జిహ్వతో జాడీలు చెప్పుచుండు। ఫల
ము విఘ్నంబైన బలుసంతసముగొండు। మేలుగల్గిన
చాల మిణుకుచుండు॥ శ్రీరమానాథ యిటువంటి
క్రూరునకును। భిక్షకులశత్రువని పేరుపెట్టవచ్చు॥
భూ॥ సీ. తనువులో బ్రాణముల్ తలఁగిపొయ్యెడివే
ళ। నీస్వరూపమును ధ్యానించునతడు। నిమిషమా
త్రములోన నిన్ను జేరుసుగాని। యముని చేతికిజిక్కి
శ్రమలపడడు। పరమసంతోషాన భజనసేసెడివా
రి। పుణ్యమేమనవచ్చు భోగిశయన। మోక్షము నీ
దాసముఖ్యులకగుగాని। నరక మెక్కుడిదయ్య న
ళిననేత్ర॥ కమలనాభునిమహిమలు గానలేని। తు
చ్ఛులకు ముక్తిదొరకుట దుర్లభంబు॥ భూ॥ సీ. నీల
మేఘశ్యామ నీవెతండ్రివిమాకు। గమలవాసిని మ

ష్టు గన్న తల్లి। నీభక్తవరులంత నిజమయిన బాంధ
వుల్। నీకటాక్షము మాకనేకధనము। నీకీర్తనలు
మాకు లోకప్రపంచంబు। నీసహాయము మాకు ని
త్యసుఖము। నీమంత్రమే మాకు నిరత-శంకపువి
ద్య। నీపదధ్యానంబు నిత్యజపము। తోయజాతా
క్ష నీపాద తులసిదళము। రోగముల కౌషధము
బ్రహ్మరుద్రవినుత ॥ భూ ॥ సీ. బ్రతికి నన్నాళ్ళు నీ
భజన తప్పనుగాని। మరణకాలమునందు మఱతు
నేమొ। నావేళ యమదూతలాగ్రహంబున వచ్చి
ప్రాణముల్ పెకలించి పట్టునపుడు। కఫవాతపైత్య
ముల్ గప్పగాబరచేత। గంపముద్భవమంది కష్ట
పడుచు। నాజిహ్వతో నిన్ను నారాయణాయంచు
బిలుతునో శ్రమచేత బిలువలేనో॥ నాటికిప్పుడె
భక్తి నీనామమిదిగో। తలచెదను జెవి నిడవయ్య ధై
ర్యముగను॥ భూ - సీ. పాంచభౌతికము దుర్బలమై
న కాయంబి। దెప్పుడో విడుచుట యెఱుకలేదు।
శతవర్షములదాక మితముజెప్పిరిగాని నమ్మరాదా
మాట నెమ్మనమున। బాల్యమందో మంచిప్రాయ
మందో లేక। ముదిమియందో లేక ముసలియం

దో । యూరనో యడవినో యుదకమధ్యముననో । యెప్పుడో విడుచుట యేక్షణంబొ ॥ మరణమే నిశ్చయము । బుద్ధిమంతుడైన । దేహమున్నంతలో మిమ్ము దెలియవలయు । భూ ॥ సీ. తల్లిదండ్రులు భార్య తనయులాప్తులు బావ । మఱఁదులన్నలు మేనమామగారు । ఘనముగా బంధుల్ గల్గినప్పటికైన । దానువలగగ వెంట నడిగారు । యముని దూతలు ప్రాణ మపహరించుక పోఁగ । మమతతో బోరాడి మాన్పలేరు । బలగమందఱు దుఃఖపడుట మాత్రమె కాని । యించుక యాయుష్య మియ్యలేరు ॥ చుట్టములమీది భ్రమదీసి చూరజెక్కి । సంతతము మిమ్ము నమ్ముట సాధకంబు ॥ భూ ॥ సీ. ఇభరాజవరద నిన్నెంత బిల్చినగాని । మాటలాడవదేమి మౌనతనము । మునిజనార్చిత నిన్ను మ్రొక్కివేడినగాని । కనుల జూడవదేమి గడుసుతనము । చాలదైన్యమునొంది చాటుఁజొచ్చినగాని । భాగ్యమియ్యవదేమి ప్రౌఢతనము । స్థిరముగా సిపాయిసేవ జేసెదనన్న । దొరకజాలవదేమి ధూర్తతనము ॥ మోక్షదాయక యిటువంటి మూర్ఖజనుని । కష్టపె

జెప్ప నీకేమి కష్టమౌనొ ॥ భూ ॥ సీ. నీమీదికీర్త
నల్ నిత్యగానము సేసి నృత్య మొందింప నారదుడ
గాను। సావధానముగ నీచరణపంకజసేవ। సలిపి
మెప్పింపంగ శబరిగాను। బాల్యమప్పటినుండి భ
క్తినియమంబుల। గలుగను ప్రహ్లాదుడను గాను। ఘ
నముగా నీమీద గ్రంథముల్ గల్పించి। వినుతి సే
యను వ్యాసమునిని గాను॥ సాధుడను మూర్ఖమతి
మనుష్యాధముడను। హీనుడను జిహ్మ నీప్రసన్నె లు
కానిము। భూషణవికాస శ్రీధర్మపురనివాస। దుష్ట
సంహార నరసింహ దురితదూర॥ సీ. అతిశయంబు
గ గల్లలాడ నేర్చితిగాని। పాటిగా సత్యముల్ పలు
క నేర। సత్కార్యవిఘ్నముల్ సలుప నేర్చితిగాని।
చెలువుగా ధర్మంబు సేయనేర। ధనములియ్యంగ వ
ద్దనగ నేర్చితిగాని। శీఘ్రమిచ్చెదనట్లు చెప్పనే
ర॥ బంకజాతాక్ష నేనెంతొ పాతకుడను। దప్పుల
న్నియు క్షమియింపు తండ్రి నీవె॥ భూ॥ సీ. ఉర్వి
లో నాయుష్యమున్న పర్యంతంబు। మాయసంసా
రంబు మరిగినందుకు। సకలపాపములైన సంగ్రహిం
చునుగాని। నిన్ను జేరెడి యుక్తి నేర్చ లేను। తందన

గాలునివద్ది దూతలిద్దఱువచ్చి । గుంజుక చని వారు
కొట్టుచుండ । హింస కోర్వగలేక యేడ్చుగంతులు
వేసి । దిక్కులేదని నాల్గుదిశలుజూడ ॥ దస్సు విడి
పింపవచ్చునె ధర్మ్యదేవి । ముంచె నిదానుసదయ్యా
న్న ముక్తిగలుగు ॥ భూ ॥ సీ. అధిక విద్యావంతుల
పరిహాసకులైరి । పూర్ణశుంఠలు సభాపూజ్యులైరి ।
సత్యవంతులమాట జనవిరోధంబాయె । మసురహాత్ము
లమాట వాసికెక్కె । ధర్మాత్మ నరులు దారిద్ర్య
మొందిరి । పరమలోభులు ధనప్రాప్తులైరి । పుణ్య
వంతులు రోగభూతపీడితులైరి । దుష్టమానవులు వ
ర్ధిష్ణులైరి ॥ పక్షివాహనమావంటి భిక్షుకులకు । శ
క్తి లేదాయె నికనీవె చాటుమాకు ॥ భూ ॥ సీ. భుజబ
లంబున బెద్దపులుల జంపగవచ్చు । పాము కంఠమున
జంక బట్టవచ్చు । బ్రహ్మరాక్షసకోట్ల బాఱదోలగ
వచ్చు । మనుజులరోగముల్ మాన్పవచ్చు । జిహ్వా
కిష్టముగాను జేదుమ్రింగగవచ్చు । బదనుఖడ్గము
చేత నదుమవచ్చు । గష్టమొందుచు ముండ్ల కంప
లోజొరవచ్చు । దిట్టుపోతులనోళ్లుగట్టవచ్చు ॥ బు
డమిలో దుష్టులకు జ్ఞానబోధ తెలిపి । సజ్జనుల జే

యతఁడెంత చతురుఁడైన ॥ భూ ॥ సీ. అవనిలోఁగల
యాత్ర లన్ని చేయఁగవచ్చు । ముఖ్యుఁడై నదులందు
మునుఁగవచ్చు । మునికుమారకుఁడై సంధ్య మొనసి వా
ర్వఁగవచ్చు । తిన్నగా జపమాల ద్రిప్పవచ్చు । వే
దాలకర్థంబు విశదిఁ జెప్పఁగవచ్చు । శ్రేష్ఠక్రతువు
లెల్లఁ జేయవచ్చు । ధనము లక్షలకొలఁది దానమియ్య
గవచ్చు । నైష్ఠికాచారముల్ నడుపవచ్చు ॥ చిత్తమున్స్వ
స్థలంబునఁ జేకుంట । నీపదాంబోజములయందు నిలు
పరాదు ॥ భూ ॥ సీ. కలియుగంబున నీకథలు సో
కినఁజాలు । వెడ్డపోఁగులజోళ్లు పెట్టినట్లు । చేతు లె
త్తుచు బూజ సేయఁగల్గినఁజాలు । దొరయుగా గడి
యారాలు వేసినట్లు । మొనసి మస్తకముతో మ్రొక్క
గల్గినఁజాలు । జెముడు మైసతురాయి చెక్కినట్లు ।
గళమున నొప్పఁగ నామస్మరణ గల్గినఁజాలు । వింతగాఁ గం
ఠీలు వేసినట్లు ॥ పూని నిను గొల్చుటే సర్వభూష
ణంబు । లితరభూషణముల నిచ్ఛగింపనేల ॥ భూ ॥
సీ. భువనరక్షక నిన్ను బొగడ నేరని నోరు । వ్రజకు
గొందిదైన పాడుబొంద । సురవరార్చిత నిన్ను
జూడఁగోరని కనుల్ । [illegible] నెలిసరపుగుంతు

శ్రీరమాధిప నీకు సేవజేయనివేను । కూలికమ్మడు
వానికొలిమిత్తి । వేడ్కతో నీకథల్ వినని కర్ణము
లైన । గతిని శిలాదుల గలుగుపోలలు ॥ పద్మలోచన
నిన్నుడ భక్తిలేని । మానవుల రెండుపాదాల మహిపై
మాన్యా ॥ భ ॥ సీ. అతివ నెప్పుటి యున్న వస్త్ర
ములకే । పతులనారాధించుట పాలుకొఱకె । సతిని
యేల్లుటట సంసారసుఖము కే । సుతుల పోషించు
ట గతుల కొఱకె । సైన్యముల్ గూర్చుట శత్రుభ
యమునకే । సాము నెప్పుట లెల్ల చావు కొఱకె । దా
న మిచ్చుటయు ముందటి సంచితమునకే । ఘనము
గా జదువుట కడుపు కొఱకె ॥ యితర కామంబు
గోరక సతతముగను । భక్తి నీయందు నిలుపుట ము
క్తి కొఱకె ॥ భ ॥ సీ. ధరణిలో వెయ్యేండ్లు త
ను వుండ్లగబోదు । ధన మెప్పటికి శాశ్వతంబుగా
దు । దారసుతాదులు తన వెంటరాలేరు । భృత్యులు
మృతిని దప్పింపలేరు । బంధుజాలము తన్ను బ్రతికిం
చుకోలేరు । బలపరాక్రమము మేమి పనికిరాదు । ఘ
నమైన సకలభాగ్యంబెతంకల్గియు । గోచి మాత్రం
బైన గొనుచుబోడు ॥ పెట్టినకర్మలభ్యంబులన్ని విడి

చినిన్ను । భజన జేసెడివారికి బరమసుఖము ॥భూ-
సీ. నరసింహ నాకు దుర్నయములే మెండాయె । సు
గుణ మొకట్టియులేదు । చూడ జనిన । యన్యకాం
తలమీద నాశ మానగ లేను । బరులక్ష్మమముచూ
చి యోర్వలేను । ఇటువంటిదుర్బుద్ధు లిన్ని నాకు
న్నవి । నేనుసేసెడివన్ని నీచకృతులు । నావంటిపా
పిష్టరుడుభూలోకాన । బుట్టుజేసితివేల భోగిశయ
న ॥ అబ్జదళనేత్ర నాతండ్రివైనఫలము । నేరము
గాచి రక్షింపు నీవెదిక్కు ॥ భూ ॥ సీ. ధీరత పరుల
నిందింప నేర్చితిగాని । తిన్నగా నినుబ్రస్తుతింపనైతి
బొరుగుకామినులయందు బుద్ధినిల్పితిగాని । నిన్ను
సంతతము ధ్యానింపనైతి । బెరికిముచ్చటలైన మురి
సివింటినిగాని । యెంచినీకథ లాలకించనైతి । గొతు
కంబున బాతకము గడించితిగాని । హెచ్చుపుణ్య
ము సంగ్రహింపనైతి ॥ నవనిలో నేనుజన్మించినందు
కేమి । సార్థకముగానరాదాయె । స్వల్పమైన ॥
॥ భూ ॥సీ. అంత్యకాలమునందు నాయాసమున ని
న్ను దలతునోతలపనోతలతునిపుడె । నరసింహ న
రసింహ నరసింహలక్ష్మీశ దానవాంతకకోటి భాను

తేజ। గోవింద గోవింద గోవింద సర్వేశ పన్నగాధి
పశాయి పద్మనాభ। మధువైరి మధువైరి మధువైరి
లోకేశ నీలమేఘ శరీర నిగమవినుత। తే. ఈవిధం
బున మీనామ మిష్టముగను భజన సేయుచునుందు
నాభావమందు॥ భూ॥ సీ. ఆయురారోగ్య పుత్రా
ర్థ సంపదలన్ని గలుగ జేసెడిభారకర్తవీవె। చ
దువు శాస్త్రగనేర్పి సభలో గరిష్ఠాధి కారమొందించె
డీవునుడవీవె। సకలమందిడి పెట్టిసరులు మెచ్చె డీస
ట్టీనేరుపప్పించెడి పెద్దవీవెబలు వైన వైరాగ్యభక్తిజ్ఞాన
ములిచ్చి ముక్తిపొందించెడిమూర్తివీవె। తే. అవనిలో
మానవులకనియాచలిచ్చి వ్యాధులను జేసి తెలిపెడి
వాడవీవె॥ భూ॥ సీ. కాయమెంతభయాన గాపాడి
నంగాని ధాత్రిలోనదిచూడ దక్కబోదు। ఏవేళ
నేరోగమేమరించునో సత్వమొందగజేయు నేచం
దమునను। ఔషధంబులుమంచి వనుభవించినగా
ని కర్మక్షీణంబైనగానివిడదు। కోటివైద్యులు గుంపు
గూడివచ్చినగాని। మరణమైయ్యోడి వ్యాధిమాన్ప
లేరు॥ జీవునిప్రయాణకాలంబు సిద్ధమైన। నిలుచు
నా దేహమింకొక్క నిమిషమైన॥ భూ॥ సీ. జందె

మింపుగ వేసి సంధ్యవార్చిన నేమి । బ్రహ్మమందక కాడు బ్రాహ్మణుండు । తిరుమణిశ్రీచూర్ణ గురురేఖలిడినను । విష్ణునొందక కాడు వైష్ణవుండు । బూదిని నుదుటను బూసికొనిన నేమి శంభునొందక కాడు శైవజనుడు । కాషాయవస్త్రాలు గట్టి కప్పిన నేమి । యాశబోవక కాడు యతివరుండు ॥ ఇట్టి లౌకిక వేషాలు గట్టుకొనిన । గురునిజెందక సన్ముక్తిదొరకబోదు ॥ భూ ॥ సీ. నరసింహ నేనిన్ను నమ్మినందుకుజాల । నెనరునాయందుంచు నెమ్మనమున । నన్నడిగి వేసటపుట్టె । నింకనైన గటాక్షమియ్యవయ్య । సంతసంబున నన్ను స్వర్గమందేయుంచు । భూమియందేయుంచు । భోగిశయన । నయముగా వైకుంఠ నగరమందేయుంచు । నరకమందేయుంచు నళిననాభ ॥ ఎచటనన్నుంచినంగాని యెపుడునిన్ను మఱచిపోకుండ నీనామస్మరణయొసగు ॥ భూ ॥ సీ. దేహమున్న వఱకు మోహసాగరమందు । మునుగుచుందురు శుద్ధమూఢజనులు । సలలితైశ్వర్యముల్ శాశ్వతంబనుకొని షడ్భ్రమలను మానజాలరెవరు । సర్వకాలము మాయసంసారబద్ధులై । గురుని

కారుణ్యంబు గోరుకొనరు। జ్ఞానభక్తివిరక్తులైనపె
ద్దల జూచి నిందజేయక తాము నిలువలేరు॥ మత్తు
లైనట్టి దుర్జాతి మనుజులెల్ల। నిన్ను గనలేరు మొ
దటికే నీరజాక్ష। భూ. సీ॥ ఇలలోన నేజన్మ మెత్తిన
ప్పటినుండి బలుగడించితినయ్య పాతకములు।
తెలిసి చేసితిగొన్ని దెలియజాలక చేసి బాధనొం
దితి నయ్య పద్మనాభ। అనుభవించెద నప్పు డతి
ప్రియాసం బంచు బ్రిజలు చెప్పగజాల భయము
గలిగె। నెగిరిపోవుటకునై యేయుపాయంబైన। జే
సి చూతమటన్న జేతకాదు॥ సూర్యశశినేత్ర నీచా
టు జొచ్చితిపుడు। కలుషములు ద్రుంచి నన్నేలు।
కష్టమనక భూ. సీ॥ తాపసార్చిత నేను పాపకర్ముడ
టంచు నాకు వంకలబెట్ట బోకుసుమ్ము। నాటికిశిక్ష
లు నాకు జేయుటకంటె నేడు సేయుము నీవు న
స్త మనక। అతిభయంకరులైన యమదూతలకు న
న్ను నొప్పగింపకు మయ్య యురగశయన। నీదా
సులను బట్టి నీవు దండింపంగ వద్దువద్దనరెంత పె
ద్దలైన॥ దండ్రివై నీవు పరపీడ దగులజేయ। వాసిగ
లవేరు కపకీర్తి వచ్చునయ్య భూ. సీ॥ ధరణిలోపల

నేను తల్లిగర్భమునందు బుట్టినప్పటినుండి పుణ్య
మెఱుగ । నేకాదశీవ్రతం బెన్నడుండగ లేదు తీ
ర్థయాత్రలకైన దిరుగలేదు । పారమార్థిక మైన ప
నులు సేయగ లేదు భిక్ష మొకనికైన బెట్టలే
దు । జ్ఞానవంతులకైన బూని మ్రొక్కగలేదు ఇ
తరదానములైన నియ్యలేదు॥ నళినదళనేత్ర నిన్ను
నే నమ్మినాను । జేరి రక్షింపవే నన్ను శీఘ్రముగను
భూ. సీ॥ అడవిపక్షుల కెవ్వ డాహార మిచ్చెను మృ
గజాతి కెవ్వడు మేత బెట్టె । వనచరాదులకు భో
జన మెవ్వ డిప్పించె జెట్ల కెవ్వడు నీళ్లు చేదిపో
సె । స్త్రీలగర్భంబున శిశువు నెవ్వడు పెంచెఫణుల
కెవ్వడు పోసె బరగబాలు । మధుపాళి కెవ్వడు మ
కరంద మొనరించె బసుల కెవ్వ డొసంగె బచ్చి
పూరి॥ జీవకోట్లను బోషింప నీవెకాని । వేఱె యొక
దాత లేడయ్యె వెదకిచూడ భూ. సీ॥ దనుజారి నా
వంటి దాసజాలము నీకు । కోటిసంఖ్య గలదు కొద
వలేదు । బంట్లనుంచ దీవల్ల బహుపరాకై నన్ను । మ
ఱచిపోకుము భాగ్యమహిమచేత । దండిగా భృ
త్యులు దగిలి నీకుండగ బక్కబం టేపాటి పనికిన

గనుక । నిప్రమెచ్చుడిపబుల్ నేను జేయగలేక యిం
తెన్ఫ్రభా పస్త్రిమిత్రులు॥ భూమునందలి నేనున్న
లోకనకును । గనుక ప్రపంచమంతయు గలిగివే
యు ఘా. సి॥ కిమలలో నినన్ను గన్నతండ్రివిగా
న నన్ను నేనుండుంటి నేనుండుట । యునప్పటిన
నకునై యుండి నే నాశించు నేను నానన్నయు నీ
కు నను । మిక్కిలి మంటిగా నన్ను మిక్కిలిలోని వగ
ప్రకృతమ పేము వచనాను । ఫలము భూపంథై
న పలుకేయుము ఉన్న । కుందులంయుందు నైవే గోలు
ను బన్ను నోటికు నేనంపనకెన్నియుగ్ కనునెట్ట్ ।
గాన్రినము నోటిని హా . ంయు కిపటుయుయుగ ఘా. సి॥
కునులయన్నాను ని కొలుపుదేసిన నాకు పేత మం
డుకు ఒుట్టు చెప్పుత్రి । మందమనాటలచేత గోంచె
మియ్యగ చెప్పు కలహా పరానికి జన్మి సంయిటిమగ
నిత్య సాధుప్ర గాన నంతేపన్యంతేయు చినుప్రచేని
న్నాళ్ల జరుపవలెనె । ఇక నే సహింప నిపినుంది
న్నైమైన । శిక్షచేసిన జేయు సిద్ధ పడియుతి నేను
కరుణించుకుంటివానన్నెయుమగ । బెగయుటె నా
నితోడ జగమునకు ఘా. సి॥ హాని నేను పన్యాతే

మయిన శేషుడు చాల బవనము భక్షించి బ్రతు
కుచుండు। ననువుగా నీకు వా హనమైనఖగరా
జు। గొప్ప బాములను నోట గొఱుకుచుండు। నది
గాక నీభార్య యైనలక్ష్మీదేవి దినము వేరంటంబు
దిరుగుచుండు। నిన్ను భక్తులు పిల్చి నిత్యపూజలు
చేసి ప్రేమ బక్వాన్నముల్ పెట్టుచుండ॥ స్వస్థము
గ నీకు గ్రాసము జరుగుచుండ। గాసునీచేతి దొక
లైన గాదు వ్యయము భూ. సీ॥ పుండరీకాక్ష నా
రెండుకన్నులనిండ। నిన్ను జూచెడిభాగ్య మెన్న
డయ్య। వాసిగా నామనో వాంఛ దీరెడునట్లు।
సొగసుగానీరూపు జూపవయ్య। పాపకర్మునికంట
బడకపోవుదమంచు। బరుష మైన ప్రతిజ్ఞ పట్టినావ
వసుధలో బతితపా వనుడ వీవంచు నేబుణ్యవంతుల
నోట బొగడవింటి॥ నేమిటికి విస్తరించె నీ కింతకీర్తి
ద్రోహినైనను నాకీవు దొరకరాదె। భూ. సీ॥ పచ్చి
చర్మపుదిత్తి పసలేదు దేహంబు। లోపలనంతట రో
య రోత। నరములు శల్యముల్ నవరంధ్రములు
రక్త। మాంసంబుకండలు మైలతిత్తి। బలువైన యెం
డవా నలకోర్వ దెంతైన। వాకటే చాకలి దాహము

లకు । సకలరోగములకు సంస్థానమయియుండు ।
నిలుప దస్థిరమయిన నీటిబుగ్గ॥ బొందిలోనుండి
ప్రాణముల్ పోయినంత । కాటికేకాని కొఱగాదు
గవ్వకైన । భూ. సీ॥ బలురోగములకు నీ పాదతీర్థ
మెకాని । వలపుమందులు నాకు వలదు వలదు । చె
లిమిసేయుచు నీకు సేవ జేసెదగాని । నిదానకోటి
తో నిలుపవయ్య । గ్రహభయంబునకు జక్రముద
లంచెదగాని । ఘోరరక్షలుగట్ట గోరనయ్య । పా
ముకాటుననిన్ను భజన జేసెదగాని । దానిమంత్ర
ము నేను దలపనయ్య॥ దొరికితివి నాకు దండ్రివై
ద్యుడవు నీవు । వేయికష్టాలువచ్చిన వెఱవనయ్య
భూ. సీ॥ కూటికోసరము నే గొఱగాని జనులచే ।
బలుగద్దరింపులు పడగవలసె । దారసుతభ్రమ దగి
లియుండగగదా । దేశ దేశములెల్ల దిరుగవలసె ।
బెనుదరిద్రతపైని బెనగి యుండగగదా । చేరినీచు
లసేవ చేయవలసె । నభిమానములు మది నంటి
యుండగగదా । పరుల జూచిన భీతి పడగవలసె
నిటుల సంసారవారిధి నీదలేక । వేయివిధముల ని
న్ను నే వేడుకొంటి భూ. సీ॥ సాధుసజ్జనులతో జ

గడమాడిన గీడు । కవులతో వైరంబు గాంచు గీడు
పరమదీనులబిక్కఁబట్టికొట్టినగీడు భిక్షకులనుదుఃఖ
పెట్టుగీడునిరుపేదలనుజూచినింద జేసినగీడుపుణ్యావం
తులదిట్టుపొసగుగీడుసద్భక్తులనుదిరస్కారమాడిన
గీడుగురునిద్రవ్యముదోచుకొనినగీడుదుష్టకార్యము
లోనరించు మనుజులకుఘోరతరంబైననరకంబు గట్టి
ముల్లె భూ॰ సీ॥ పరులద్రవ్యముమీద భ్రాంతినొంది
నవాఁడు । పరకాంతల నపేక్ష పడెడువాఁడు అర్థ
లవిత్తంబు లపహరించెడువాఁడు దానమియ్యంగవ
ద్దనెడు వాఁడు సభలలోపలనిల్చి చాడిచెప్పెడివా
ఁడు । పక్షపుసాక్ష్యంబు పలుకువాఁడు । విష్ణుదాసుల
జూచి వెక్కిరించెడువాఁడు । ధర్మసాధుల దిట్టు దల
చువాఁడు॥ ప్రజల జంతుల హింసించు పాతకుండు ।
కాలకింకరగదలచే గష్టమొందు॥ భూ॰ సీ॥ నరసిం
హ నాతండ్రి నన్నేలు నన్నేలు । కామితార్థములి
చ్చి కావు కావు । దైత్యసంహార చాల దయయుం
చు । దీనపోషక నీవె దిక్కు దిక్కు । రత్నభూషి
తవక్ష రక్షించు రక్షించు భువనరక్షక నన్ను బ్రో
వు ప్రోవు మారకోటిసురూప మన్నించుమన్నించు

ప్రధలోచన చేయు పట్టు పట్టు॥ సురవినుత నేను నీ
చాటు జొచ్చి నాను। నామొరాలించికడ తేర్చునా
గళయున- భూ. సీ॥ నీభక్తులను గనుల్ నిండజూచి
యు రెండు చేతుల జోహారు సేయువాడు। నె
య్యతో నెవరైన నీకథల్ చెప్పంగ వినయమునం
దుచు జాల వినెడివాడు। తనగృహంబునకు నీ
దాసులు రా జూచి। పీటపై గూర్చుండ బెట్టువాడు
నీసేవకులజాతి నీతు లెన్నక చాల। దాసోహ మని
చేర దలచువాడు॥ పరమ భక్తుండు ధన్యుండు భా
నుతేజ। వాని గనుగొన్న బుణ్యంబు వసుధలోన।
భూ. సీ॥ పంజరంబున గాక పక్షినుంచిన లెన్నపలు
కునే వింతైన చిలుకవలెను। గార్దభంబును దెచ్చి క
ళ్లెమింప్రగ వేయ। దిరుగునే గుఱ్ఱంబు తీరుగాను।
ఎనుపపోతును మావటీడు శిక్షించిన। నడచునే
మదవారణంబువలెను। పెద్దపిట్టకు మేత బెట్టి పెం
చిన గ్రొవ్వి। సాగునే వేటాడు డేగవలెను॥ గుజను
లను దెచ్చి నీసేవకొఱకు బెట్ట। వాంఛతో జేతురే
భక్తవరులవలెను॥భూ. సీ॥ నిగమాదిశాస్త్రములు నే
ర్చినద్విజుడైన యజ్ఞకర్తను సోమ యాజియైన।

ధరణిలోపల పవిత్రా తస్నానపరుడైన నిత్యస
త్కర్మాది నిరతుడైన । నుపవాసనియమంబు లొం
డు సజ్జనుడైన । గావివస్త్రము గట్టు ఘనుడునై
న । దండి షోడశమహా దానపరుండైన సకల
యాత్రలు సల్పు సరసుడైన॥ గర్వమున గష్టపడి ని
న్ను గానకున్న । మోక్షసామ్రాజ్య మొందడు
మోహనాంగ॥ భూ. సీ॥ పక్షివాహన నేను బ్రతికి
నన్ని దినాలు కొండెగాండ్రను గూడి కుమతినైతి
నన్న వస్త్రములిచ్చి యాదరించుచునున్న. గన్న
తండ్రివి నీవె కమలనాభ । మరణమయ్యెడినాడు
మమతతో నీయొద్ది బంట్లతోలుము ముంచు బ్ర
హ్మజనక । యినజ భటావళి యీడిచికొని పోక ।
కరుణతో నాయొద్ద గావలుంచు॥ కొనకు నీసన్నిధి
కి బిల్చుకొనియు నీకు । సేవకుని జేసికొనవయ్య
శేషశయన॥ భూ. సీ॥ నీకు దాసుడనంటి నిన్ను న
మ్ముకయుంటి గాననాపై నేడు కరుణ జూడు దో
సిలొగ్గతి నీకు ద్రోహ మెన్నగబోకు । పద్మలోచన
నేను బరుడగాను భక్తినీపైనుంచి భజన జేసెదగాని
పరులవేడను జుమ్మి వరము లిమ్ము । దండిదాతవు నీ

వు తడవు సేయక కావు ఘోరపాతక రాశి గొట్టి
వైచి॥ శీఘ్రముగ గోర్కె లీడేర్చు చింతదీర్చు । ని
రతముగ నన్ను బోషించు నెనరునుంచు భూ॥ సీ.
విద్యనేర్చితి నంచు విఱ్ఱవీగగ లేదు భాగ్యవంతుడ
నంచు బలుక లేదు । ద్రవ్యవంతుడ నంచు దఱుచు
నిక్కగ లేదు నిరత దానములయిన నెఱపలేదు ।
పుత్రవంతుడ నంచు బొగడుచుండగ లేదు భృత్య
వంతుడ నంచు బొగడలేదు । శౌర్యవంతుడ నంచు
సంతసింపగ లేదు । కార్యవంతుడ నంచు గడవలే
దు॥ నలుగురికి మెప్పుగానైన నడవలేదు । నళినద
ళనేత్ర నిన్ను నేనమ్మినాను॥ భూ. సీ॥ అతిలోభుల
ను భిక్షమడుగబోవుటరోత । తనద్రవ్యమొకరిం
ట దాచరోత । గుణహీను డగువాని కొలువు గొ
ల్చుటరోత । యొరులపంచల క్రింద నుండ రోత ।
భాగ్యవంతుని తోడ బంతమాడుట రోత । గుణిలే
ని బంధుల గూడరోత । నాదాయములు లేక య
ప్పుదీయుట రోత । జారచోరుల గూడి చనుట
రోత॥ యాదిలక్ష్మీశ నీబంట నయితినయ్యా । యిం
క నెడబాయ జన్మంబు బొందరోత॥ భూ. సీ॥ వెఱ్ఱి

వానికినేల వేదాక్షరంబులు। మోటువానికి మంచి పాటలేల । పసులగాపరి కేల పరతత్వబోధలు । విటకాని కేలపో విష్ణుకథలు । వదరుశుంఠల కేల వ్రాతపుస్తకములు । తిరుగుదిమ్మరి కేల దేవపూజ । దరిద్రలోభికినేల దాతృత్వగుణములు । దొంగబంటుకు మంచి సంగతేల॥ క్రూరజనులకు నీమీద గోరికేల । ద్రోహిపాపాత్ములకుదయా దుఃఖమేల॥ భూ.

సీ॥ నాతండ్రి నాదాత నాయిష్టదైవమా । నన్ను మన్ననసేయు నారసింహ । దయయుంచు నామీద దప్పులన్ని క్షమించు । నిగమగోచర నాకు నీవె దిక్కు । నేదురాత్ముడనంచు నీమనంబున గోప । గించబోకుము స్వామి యెంతకైన । ముక్తిదాయక నీకు మ్రొక్కెదనందుకు నను । గరుణించి రక్షించు కమలనాభ॥ దండిదొర వంచు నీవెంట దగిలినాను । నేడు ప్రత్యక్షమై నన్ను నిర్వహింపు॥ భూ. సీ॥ వేమాఱు నీకథల్ వినుచునుండెడువాడు । పరులముచ్చటమీద భ్రాంతిపడడు । అగణితంబుగ నిన్ను బొగడ నేర్చినవాడు చెడ్డమాటను నోట జెప్పబోడు ఆసక్తిచేత ని న్ననుసరించెడివాడు । ధన

మదాంధులవెంట దగులబోదు సంతసంబున ని
న్ను స్మరణ జేసెడినాడు । చెలగి నీచులవేరు ద
లపబోదు । నిన్ను నమ్మిన భక్తుండు నిశ్చయముగ ।
గోరిచిల్లరదైవముల్ గొల్వబోడు॥ భూ ॥ ౬౫॥ సీ. నే
నెంత వేడిన నీ కేల దయరాదు పలుమాఱు । బి
లిచిన బలుకవేమి పలికిన నీకున్న పద వేమి
పోవు నీ మోమైన బొడచూప వేమి నాకు । శ
రణు జొచ్చినవాని సవరించవలెగాక పరిహరిం
చుట నీకు బిరుదుగాదు । నీదాసులను నీవు నిర్వ
హింపక యున్న బరు లెవ్వ రగుదురు పంకజాక్ష ।
దాత దైవంబు తల్లియు దండ్రి నీవె । నమ్మియున్నా
ను నీపాద నలినములను । భూ॥ 66॥ సీ. వేదముల్
చదివెడు విప్రవర్యుం డయినరణము సాధించెడు
రాజు లైన । వర్తకకృషికుడౌ వైశ్యముఖ్యుం డైన
బరిచరించెడి శూద్ర వర్యు డయిన । మెచ్చుభక్ష్య
ము బట్టి మెఱయుమ్లేచ్ఛుం డైన బ్రజలకక్కఱప
డు రజకు డైన । చర్మ మమ్మెడిహీన చండాలనరు
డైన నీమహీతలమందు నెవ్వ డయిన॥ నిన్ను గొ
నియాడుచుండెనా నిశ్చయముగ వాడు మోక్షా

ధి,కారి యీ వసుధలోన॥ భూ. 67 సీ॥ సకలవిద్య
లునేర్చి సభ జయింపగవచ్చు బూర్ణుడై రణమందు
బోరవచ్చు। రాజ రాజై పుట్టి రాజ్యమేలగవచ్చు
హేమగోదానంబు లియ్యవచ్చు। గగనమం దు
న్న చు క్కల నెంచుకొనవచ్చు జీవరాసుల పేళ్లు
చెప్పవచ్చు। అష్టాంగయోగము లభ్యసింపగవచ్చు
మేకరీతిగ నాకు మెసవవచ్చు॥ దామరసగర్భహార
పురందరులకైన నిన్ను వర్ణింప దరమౌనె నీరజాక్ష
భూ. 68 సీ॥ నరసింహ నీవంటి దొరను సంపాదించి
కుమతి మానవుల నేగొల్వజాల। నెక్కువైశ్వర్యం
బు లియ్యలేకున్నను బొట్టకుమాత్రముపోయగా
దె। ఘనముగా దిది నీకు కఱవున బోషింప గష్ట
మెంతటిస్వల్ప కార్యమయ్య। పెట్టజాలక యేల
భిక్ష మెత్తించెదు నన్ను బీదను జేసి నావదేమి॥ అ
మల కమలాక్ష నేనిట్లు శ్రమపడంగ గన్నులకు
బంతుగై నీకు గానబడునె॥ భూ. 69 సీ॥ వనజాతనా
భ నీ వంక వేరితి నేను గట్టిగా నను గావు కావుమ
నుచు। వచ్చినందుకు వేగ వరము లియ్యక గాని
లేచిపోయిన నిన్ను లేవనియ్య। గూర్చుండబెట్టి నే

కొంగు గట్టిగ బట్టి పుచ్చుకొందునుజూడు భోగిశ
యన ! ఈవేళ నీకడ్డ మెవరు వచ్చినగాని వారికై
నను లోంగి వడక బోను॥ గోపగాడను నీవు నాగు
ణము తెలిసి యిప్పుడే నన్ను రక్షించి యేలుకొ
మ్ము॥ భూ. 70 సీ॥ ప్రహ్లాదు డేపాటి పైడి కానుకలిచ్చె
మదగజంబెన్ని చ్చె మౌక్తికములు ! నారదుం డెన్ని
చ్చె నగలు రత్నంబు ల హల్య నీ కేయగ్రహారమి
చ్చె ! ఉడుత నీ కేపాటి యూడిగంబులు చేసె ఘ
నవిభీషణుం డేమి కట్న మిచ్చె ! పంచపాండవు రే
మి లంచ మిచ్చిరి నీకు ద్రౌపది నీ కెంత ద్రవ్య మి
చ్చె॥ నీకు వీరంద ఱయినట్లు నేను గాన యెందుక
ని నన్ను రక్షింప విందువదన॥ భూ. 71 సీ॥ వాంఛ
తో బలిచక్రవర్తిదగ్గఱ జేరి భిక్ష మెత్తితి వేల బిడి
యపడక ! యడవిలో శబరి ది య్యనిఫలా లంది
య్య జేతు లొగ్గితి వేల సిగ్గుపడక ! వేడ్కతో వే
గవిదురునింటికినేగి విందుగొంటివదేమి వెలితిపడ
కనటుకులల్పము గుచేలుడు గణించుక దేరబో
క్కసాగితి వేల తెక్కగొనక ! భక్తులను నీవు పె
ట్టుట భాగ్యమౌను వారి కాశించితెసి తెంపి వాడ

వగుచు భూ॥ 72॥ సీ. స్తంభమం దుదయించి దాన
వేంద్రుని ద్రుంచికరుణతో బ్రహ్లాదు గాచినావు '
మకరిచే జిక్కి సామజము దుఃఖించంగ గృప
యుంచి వేగ ర క్షించినావు ' శరణంచు నావిభీ
షణుడు నీచాటున వచ్చినప్పుడె లంక నిచ్చినావు '
ఆకుచేలుడు చేరి డటుకు లర్పించిన బహుసంప
దల నిచ్చి పంపినావు ' వారివలె నన్ను బోషింప వ
శముగాద ' యింతవలపక్ష మేల శ్రీ కాంత నీకు '
భూ॥ 73॥ సీ. వ్యాసు డేకులమందు వాసిగా జన్మించె
విదురు డేకులమందు వృద్ధి బొందె ' గర్గు డేకుల
మందు ఘనముగా వర్ధిల్లె నావసిష్ఠుం డెట్లునవతరిం
చె ' నింపుగా వాల్మీకు డేకులంబున హెచ్చె గు
హుఁ డ నెవ్వుఁడే కులమువాడు' శ్రీశుకు డెచ్చట
జెలగిజన్మించెను శబరియేకులమందుజన్మమొందె నేకు
లంబున వీ రింద తెచ్చినారు నీకృపాపాత్రులకు జా
తి నీతు లేల ' భూ॥ 74॥ సీ. వసుధాస్థలంబున వర్ణహీ
ను డుగాని బహుళదురాచార పరుడుగాని। తడసి
కా సియ్యని ధర్మశూన్యుడుగాని చదువ నేరని మూ
ఢ జనుడుగాని ' సకల మానవులు మెచ్చనికృత

ఘ్నుఁడుగాని చూడ సొంపును లేని కుంటగాని । అ
ప్రతిష్ఠలకు లోనైన దీనుఁడుగాని మొదటి కే మె
ఱుఁగని మోటుగాని॥ ప్రతిదినము నీదుభజన చే బర
గునట్టి వాని కేవంక లేదయ్యా వచ్చుముక్తి॥ భూ. 75
సీ॥ ఇభకుంభములమీఁది కెగిరెడి సింగంబు ముట్టునే
కుఱుచైన మూషకమును । నవచూతపత్రముల్ న
మలుచున్న పికంబు గొఱుకునే జిల్లేడుకొనలునో
ట । అరవింద మకరంద మనుభవించెడి తేటి పో
వునే పల్లేరు పూలకడకు । లలిత మైనరసాల ఫల
ము గోరెడిచిల్క మెసవునే భ్రమత ను మ్మెత్తకా
య" నిలను నీకీర్తనలు పాడ నేర్చినతఁడు పరులకీర్త
న బాడునే యరసి చూడ॥ భూ. 76 సీ॥ సర్వేశ నీ
పాద సరసిజద్వయమందు । చిత్తముంచఁగ లేను జెడ
రకుండ । నీవైన దయ యుంచి నిలిచి యుండెడు
నట్లు చేసి నన్నిపు డేలు సేవకుఁడను । వనజలోచ
న నేను వట్టి మూర్ఖుఁడ సుమ్మి నీస్వరూపము జూడ
నేర్వ వేగ । తనకుమారున కుగ్గు దల్లి వోసినయ
ట్లుభక్తిమార్గం బను పాలు బోసి॥ ప్రేమతో నన్ను
బోషించి పెంచుకొనుము ఘనత కెక్కించు నీదాస

గణములోన॥ భూ. 77 సీ॥ జీమూతవర్ణ నీ మోము
తో సరిరాక కమలారి యతికళంకమున బడియె
సొగసైన నీనేత్ర యుగముతో సరిరాక నళినబృం
దము నీళ్ల నడుమ జేరె । గరిరాజవరద నీ గళము
తో సరిరాక పెద్దశంఖము బొబ్బ పెట్ట దొడగె ।
శ్రీపతి నీదివ్య రూపుతో సరిరాక పుష్పబాణుడు నీ
కు బుత్రుడయ్యె॥ నిందిరాదేవి నిన్ను మోహిం
చి విడక నీకు బట్టమహిషి యయ్యె నిశ్చయముగ
భూ. 78 సీ॥ హరిదాసులను నింద లాడకుండిన జా
లు సకల గ్రంథమ్ములు చదివినట్లు । భిక్ష మియ్యంగ
ద ప్పింపకుండినజాలు జేముట్టి దానంబు చేసినట్లు।
మించిసజ్జనుల వంచించ కుండిన జాలు నింపుగా
బహుమాన మిచ్చినట్లు । దేవాగ్రహారముల్ దీయ
కుండిన జాలు గనకకంబపుగుళ్లు గట్టినట్లు॥ ఒకని
వర్షాశనము ముంచ కున్న జాలు బేరుకీర్తిగ సత్ర
ముల్ పెట్టినట్లు॥ భూ. 79 సీ॥ ఇహలోక సౌఖ్యము
లిచ్చగించెద మన్న దేహ మెప్పటికి దాస్థిరతనొం
ద । దాయుష్యమున్న పర్యంతము పటుతయు నొ
క్క తీరున నుండ దుర్విలోన । బాల్యయువత్వదు

ర్బలవార్ధకము లను మాటిలో మునిగెడి ముఱికి
కొంప ॥ భ్రాంతితో దీని గాపాడుద మనుకొన్న
గాలమృత్యువుచేత గోలుపోవు॥ నమ్మరాదయ్యయి
ది మాయ నాటకంబు జన్మమిక నొల్లనన్నేలు జల
జనాభ॥ 80 సీ. వదనంబు నీనామ భజన గోరుచు
నుండు జిహ్వ నీకీర్తనల్ సేయ గోరు। హస్తయు
గ్మంబు నిన్నర్చింప గోరును గర్ణముల్ నీమీది క
థలు గోరు। తనువు నీసేవయే ఘనముగా గోరును
నయనముల్ నీదర్శనంబు గోరు। మూర్ధ నీపాద
ముల్ మ్రొక్కఁగా గోరును ఆత్మ నీదైయుండు న
రసి చూడ॥ స్వప్నముననైన నేవేళ సంతతమును
బుద్ధి నీపాదములయందు బూనియుండు॥ భూ. 81
సీ. పద్మాక్ష మమతచే బరము నందెద మంచు విఱ్ఱ
వీగెద మయ్య వెఱ్ఱిపట్టి। మాస్వతంత్రంబైన మద
ము గండ్లకు గప్పి మొగముపట్టదు కామ మోహ
మునను। బ్రహ్మదేవుండైన బైడిదేహముగల్గజేసి వే
యక మమ్ము జెఱిచె నతడు। తుచ్ఛమైనటువంటి
తో లెముకలతోడి ముఱికి చిత్తలు చేర్చి మూటక
ట్టె॥ నీశరీరాలు పడిపోవు టెఱుగ కేము కాముకుల

మైతి మిక మిమ్ము గాన లేము॥ భూ. 83 సీ॥ గరుడవా
హన దివ్య కౌస్తుభాలంకార రవికోటితేజ సా రం
గవదన । మణిగణాన్విత హేమ మకుటాభరణ చా
రు మకరకుండలలస న్మందహాస । కాంచనాంబరర
త్న కాంచీవిభూషిత సురవరార్చిత చంద్రసూర్య
నయన । కమలనాభ ముకుంద గంగాధరస్తుత రా
క్షసాంతక నాగ రాజశయన॥ పతితపావన లక్ష్మీశ
బ్రహ్మజనక భక్తవత్సల సర్వేశ పరమపురుష॥ భూ.
సీ॥ పలుమాఱు దశరూప ములు ధరించితి వేల నే
క రూపము బొంద వేల నీవు । నయముగ క్షీరాబ్ధి
నడుము జేరితి వేలరత్న కాంచనమంది రములు
లేవె । పన్న గేంద్రునిమీద బవ్వళించితి వేల జలతా
రు పట్టెమం చములు లేవె । ఱెక్కలు గలపక్షి నె
క్కసాగితి వేల గజతురంగాందోళి కములు లేవె॥
వనజలోచన యిటువంటి వైభవములు సొగసుగా
నీకు దోచెనో సుందరాంగ॥ భూ. 84 సీ॥ తిరుపతిస్థ
లమందు దివ్యగానే నున్న వేంకటేశుడు మేత వే
య లేడో । పురుషోత్తమునకు నే బోయిన జాలు జ
గన్నాథు డన్నంబు గడప లేడో । శ్రీరంగమునకు

నే జేర బోయిన జాలు స్వామి గ్రాసము బెట్టి సా
కలేడో । కాంచీపురములోన గదిసి నే కొలుపున్న
గరివరదుడు పొట్టగడపలేడో॥ ఎందుబోవక నేను
నీ మందిరమున నిలిచితిని నీకు నామీద నెనరు లేదు
భూ. 85 సీ॥ తార్క్ష్యవాహన నీవు దండిదాత వటంచు
గోరి వేడుక నిన్ను గొల్వ వచ్చి । యుద్ధిమార్గము
ను నే ననుసరించితినయ్య లావైన బహునాళ్లు లక్ష
లైన । వేషముల్ వేసి నా విద్యాప్రగల్భత జూపసా
గితి నీకు సుందరాంగ । ఆనంద మైన చే నడుగవ
చ్చిన దిచ్చి వాంఛ దీర్పుము నీలవర్ణ వేగ॥ నీకు నా
విద్య హర్షంబు గాకయున్న తేప తేపకు వేషముల్
దేను సుమ్మి॥ భూ. 86 సీ॥ అమరేంద్రవినుత నే నతి
దురాత్ముడ నంచు గలలోన నైనను గనుల బడవు ।
నీవు ప్రత్యక్షమై నిలువకుండిన మానె దొడ్డగా నొక
యుక్తి దొరికె నయ్య । గట్టికొయ్యను దెచ్చి ఘనస
ముగా ఖండించి నీస్వరూపము చేసి నిలుపుకొంచు
ధూపదీపము లిచ్చి తులసితో బూజించి నిత్య నైవే
ద్యముల్ నేమముగను॥ నడుపుచును నిన్ను గొలి
చెద నమ్మి బుద్ధి నీ ప్రపంచంబు గలిగె నా కింతె చా

లు భూ. 87 సీ॥ భువనేశ గోవింద రవికోటిసంకాశ
పక్షివాహన భక్త పారిజాత యంభోజభవరుద్రజం
భారిసన్నుత సామగానవిలోల సాంసాక్ష । వనధి
గంభీర శ్రీవత్సకౌస్తుభవక్ష శంఖ చక్రగదాసి
శార్ఙ్గహస్త । దీనరక్షక వాసుదేవ దైత్యవినాశ నార
దార్చిత దివ్యనాగశయన॥ చారునవరత్నకుండల
శ్రవణయుగళ విబుధవందిత పాదాబ్జ విశ్వరూప॥
భూ. 88 సీ॥ నాగేంద్రశయన నీ నామమాధుర్యం
బు మూఢుకన్నుల సాంబమూర్తి కెఱుక । పంకజా
తాక్ష నీబలపరాక్రమమెల్లభారతీపతియైన బ్రహ్మ
కెఱుక । మధుకైటభారి నీమాయాసమర్థత వసుధ
లో బలిచక్రవర్తి కెఱుక । పరమాత్మ నీదగుపక్షపాతి
త్వంబు దశశతాక్షుల పురందరుని కెఱుక । వీరి కె
ఱుకగు నీ కథల్ వింతలెల్ల । నరుల కెఱుకన్న
నెవ్వరైన నవ్విపోరె॥ భూ. 89 సీ॥ అంద జేమైనని
న్నడుగవచ్చెద రంచు క్షీరసాగరమందు జేరినా
వు । నీచుట్టు సేవకుల్ నిలువకుండుటకు నై భయమద
సర్పముమీద బండినావు । భక్తబృందము వెంట బడి
వరించెద రంచు నెగసి పొయ్యెదవు పక్షి నెక్కినావు

దాసులు నీద్వార మాసింప కుంటను వందిమాగధు
ల గాన లుంచినావు॥ రావు గలవాడ వైతి వే రాగు
నేను నిన్ను జాతును నాతండ్రి నీరజాక్ష॥ భూ. 90

సీ॥ నీకథల్ చెప్పలో సోకుట మొదలుగాఁ బులకాం
కురము మేన బుట్టువాడు' నయనాశ్రునిధిస్య నాదు
కీర్తనలోన మగ్నుఁడై దేహంబు మఱచువాడు ' ఫా
లంబుతో నీదు పాదయుగ్మమునకు బ్రేమతో దండ
మ ర్పించువాడు ' హా పుండరీకాక్ష హా రామ హ
రి యంచు వేడ్కతో గేకలు వేయువాడు॥ చిత్త
కమలంబునను నిన్ను జేర్చువాడు నీయలోకమునం
దుండు నీరజాక్ష॥ భూ. 91

సీ॥ నిగమగోచర నేను
నీకు మెప్పగునట్లు తెన్నగా బూజింప లేను సుమ్ము।
నాకు దోచినభూష ణములు పెట్టెద నన్ను గొస్త
భమునొ నీకు గలదు మున్నె' భక్ష్యభోజ్యముల స
మర్పణము జేసెద నన్ను నీవు పెట్టితి సుధ నిర్జరులకు '
గలిమికొద్దిగ గానుకల నొసంగెద నన్ను భార్గవి
దేవి నీ భార్య యయ్యె॥ నన్ని గలవాడ వఖిలలోకా
ధిపతివి నీకు సొమ్ములు పెట్టనే నెంతవాడ॥ భూ. 92

సీ. నవసరోజదళాక్ష నన్ను బోషింప ... తేవు నే

న కాపాడినను నీవె కష్టపెట్టిన నీవె నీపాదకమల
ములె నిరత మేను॥ నమ్మియున్నాను నీపాద నళిన
భక్తి వేగ దయచేసి రక్షించు వేద వేద్య॥ భూ. 98
సీ॥ అమరేంద్రవినుత ని న్ననుసరించినవారు ము
క్తి బొందిరి వేగ ముదముతోడ। నీపాదపద్మముల్
నెఱ నమ్మియున్నాను నాకు మోక్షం బిమ్ము నళిన
నేత్ర। కాచి రక్షించు నన్ గడతేర్పు వేగమే నీ
సేవకునిఁ జేయు నిశ్చయముగ। గాపాడినను నీకు
గైంకర్యపరుడనై చెలగి నీపనులను జేయువాడ॥ న
నుచు బలుమాఱు వేడెద నబ్జనాభ నాకుబ్రత్యక్ష
మగుము నిన్నమ్మినాను॥ భూ. 99 సీ॥ శేషప్ప య
నుకవి చెప్పిన పద్యముల్ చెవుల కానంద మై చెల
గుచుండు నేమనుజుండైన నెలమి నీశతకంబు భక్తి
తోవిన్న సత్ఫలము గలుగు జెలగి యీపద్యముల్
చేర్చి వ్రాసినవారు కమలాక్షుకరుణను గాంతు రె
పుడు। నింపుగా బుస్తకం బెపుడు బూజించిన దురిత
జాలంబులు దొలగి పోవు॥ నిద్ది పుణ్యాకరం బని
యెపుడు జనులు గష్టమెన్నక పఠియింప గలుగు
ముక్తి। భూషణవికాస శ్రీధర్మ పురనివాస దుష్టసంహా
ర నరసింహ దురితదూర. 100 సంపూర్ణం.

శ్రీ సింహాచలము

SLMS-413

13425